

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పేజీలు : 5 | సంపుటి : 01 | - సంచిక 177 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | ఆదివారం 29- 9 - 2024 | వెల - 2

Digital Edition



L.K.R COLLEGE OF NURSING
(Affiliated to Dr. N.T.R U.H.S Vijayawada)
Near J.V.R.R. ITI, V.C. Colony, Nandyal - 518502
అడ్మిషన్లు జరుగుచున్నవి
4 సం॥ల B.Sc., నర్సింగ్ కోర్స్,
అర్హత: ఇంటర్ Bi.P.C., మరియు ఒకేషనల్ నర్సింగ్ పాస్ అయిన విద్యార్థినీ, విద్యార్థులు EAPCET అర్హత సాధించిన వారు అర్హులు.
(మేనేజ్‌మెంట్ కోటా నందు కొన్ని సీట్లు కలవు)
పూర్తి వివరములకు:
85200 10739, 85200 23866
జె.లక్ష్మీకాంత రెడ్డి, చైర్మన్


# చంద్రబాబు కృషితోనే జేపీసీకి వక్ఫ్ సవరణ బిల్లు

- అభ్యంతరాలు తెలిపేందుకు 15మందితో ప్రత్యేక కమిటీ
- హైదరాబాదులో జరిగిన జేపీసీ సమావేశంలో ఏపీ కమిటీ సభ్యులు పలు సూచనలు
- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

వివరాలు 2లో



అమరావతి సెప్టెంబర్ 28 ( రిపబ్లిక్ న్యూస్):






# స్టీల్ ప్లాంట్ లో 4 వేల మంది కార్మికులు ఔట్ !



## వీఆర్ఎస్ పేరుతో ఇప్పటికే 2500 మందికి ఆఫర్

## దీని కోసం 14 వేల కోట్లు

## ఇక, 500 మందిని నాగర్నార్ స్టీల్ ప్లాంట్ కు బదిలీ

వైజాగ్ 28 సెప్టెంబర్, రిపబ్లిక్ న్యూస్ వైజాగ్ స్టీల్ ప్లాంట్ విషయంలో గందరగోళం నెలకొన్నట్లుగా తెలుస్తుంది.ఓ వైపు సెయిల్‌లో స్టీల్ ప్లాంట్ విలీనం అంటూ లీకులు వచ్చిన కొద్ది సేపటికే.. ఓ పిడుగులాంటి నిర్ణయం తీసుకుంది యాజమాన్యం.

ప్రైవేటీకరణ లేదని ప్రకటిస్తూనే ఉద్యోగులపై పెద్ద వేటు వేసింది. తాజా నిర్ణయంతో స్టీల్ ప్లాంట్‌లో పనిచేసే నాలుగు వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు స్టీల్ ప్లాంట్ నుంచి ఔట్ కానున్నారు.

బయో మెట్రిక్ నుంచి కార్మికుల ఐడీలు తొలగించారు.. బ్లాస్ట్ ఫర్నేస్ ఒక్కటే నడుస్తున్నందున కాంట్రాక్టు కార్మికులలో కోత పెట్టాలని నిర్ణయానికి వచ్చినట్టుగా సమాచారం. వీఆర్ఎస్ పేరుతో ఇప్పటికే 2500 మందికి ఆఫర్ ఇచ్చారు. దీని కోసం 14 వేల కోట్లు కేటాయించిన . ఇక, 500 మందిని నాగర్నార్ స్టీల్ ప్లాంట్ కు బదిలీ చేసేందుకు యాజమాన్యం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది.

కానీ, కార్మిక సంఘాలు మరోసారి ఆందోళన బాటపట్టాయి. నేడు ట్రైనింగ్ సెంటర్ దగ్గర భారీ ధర్నాకు పిలుపునిచ్చారు. అయితే.. వైజాగ్ ప్రైవేటీకరణ విషయంలో కేంద్రం వెనక్కి తగ్గిందంటూ వార్తలు వచ్చాయి. కార్మిక పోరాటాలు,

పొలిటికల్ లాబీయింగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ దిశగా కీలకంగా మారాయని.. దీంతో తెగనమ్మేయాలనే ఆలోచనలకు ఎన్డీఏ సర్కార్ ఫుల్ స్టాప్ పెట్టే దిశగా దృష్టిసారించిందని.. ఆ దిశగా ను స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో విలీనం చేస్తారనే సంకేతాలు బలంగా వినిపించాయి.


2లో

## ఆంధ్రా అభివృద్ధికి సూచనలు చేయండి..సీఎం



ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో మీరు భాగం కండి అంటున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. గో ఏపీకి డైరెక్ట్‌గా మీ సలహాలు, సూచనలు చెప్పండి అన్నారు. దీనికి సంబంధించి తన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. మంచి సలహాలు, సూచనలు ఇచ్చినవారికి ప్రుత్వం తరుపున ఈ సర్టిఫికేట్ కూడా ఇస్తామని తెలిపారు. 2047 స్వత్సరానికల్లా ఏపీని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే తమ ధ్యేయమని తెలిపారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ల జిఎస్‌డిపితో.. 43,000 కంటే ఎక్కువ క్యాప్టా ఆదాయంతో భారతదేశాన్ని నడిపించడమే మా లక్ష్యమని అన్నారు. దీని కోసమే ఆంధ్రా ప్రజలను సూచనలు అఉగుతున్నామని వివరించారు చంద్రబాబు. ప్రతీ ఒక్కరి సలహా మాకు అవసరమని అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌ను కలిసి సిర్మించుకుందాం..అభివృద్ధి చేసుకుందాం అంటూ పిలుపునిచ్చారు ఏపీ సీఎం.

## చంద్రబాబుపై మరోసారి నోరుపారేసుకున్న పేర్నినాని



కృష్ణాజిల్లా, సెప్టెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) నోరు పారేసుకున్నారు. చంద్రబాబు నోటిని ఆ వెంకటేశ్వర స్వామే శుద్ధి చేస్తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిపై

2లో

## హైడ్రా చుట్టూనే పావులు కదుపుతున్న పార్టీలు

**మూడు పార్టీల నేతలు హైడ్రా చుట్టూనే రాజకీయం చేస్తున్నారు.**

**పాజిటివ్ టాక్‌తో ప్రజల మనసు గెలవాలని..**


2లో

హైడ్రా.. హైడ్రా.. హైదరాబాద్‌లో ఆక్రమణదారులను గడగడలాడిస్తున్న హైడ్రా పొలిటికల్ రణానికి ఇంధనమవుతుందా? ముంపు నుంచి రాజధాని నగరాన్ని కాపాడుతుందని హైడ్రాను కాంగ్రెస్ వెనకేసుకొస్తుంటే ప్రజల ఆస్తులను ధ్వంసం చేస్తోందని హైడ్రాపై మండిపడుతున్నాయి విపక్ష పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ. ఇంతకీ ఎవరు కరెక్ట్. హైడ్రా ఎవరి పొలిటికల్ మైలేజ్ పెంచుతుంది..? ఎవరిని డేంజర్‌లో పడేస్తోంది. ఓవరాల్‌గా హైడ్రాపై ప్రజలేమనుకుంటున్నారు ?

తెలంగాణ రాజకీయానికి కేంద్ర బిందువుగా మారిపోయింది హైడ్రా. తెలంగాణాలోని మూడు ప్రధాన పార్టీలిప్పుడు మైలేజీ కోసం హైడ్రా చుట్టూనే పావులు కదుపుతున్నాయి.



## కూటమిలో ఫైట్..




ఆ ముగ్గురిదీ ఒకే నియోజకవర్గం రాజకీయంగా ఒకప్పుడు బద్ధ శత్రువులు.. ఒకరంటే ఒకరికి గిట్టని పరిస్థితి. అనుకోకుండా ముగ్గురూ ఇప్పుడు కూటమిలో భాగస్వాములు. ఇద్దరు నేతలు టీడీపీలో ఉండగా, మిగిలిన ఆయన జనసేన. ఈ ముగ్గురిలో ఇద్దరు ఎమ్మెల్యేలు.. ఇంకొకాయన టీడీపీ జిల్లా అధ్యక్షుడు. అందరూ కీలక స్థానాల్లో ఉన్నవారే.. కానీ, ఒకే నియోజకవర్గం కోసం కీచులాడుకోవడంతోనే వస్తుంది తంటా..? ఈ తగవు తీర్చాల్సిన పెద్దలు అగ్నికి ఆజ్యం పోస్తున్నారట.. దీంతో మంట రోజురోజుకు తీవ్రమవుతోందంటున్నారు. ప్రభుత్వం కొలువుదీరిన వారం పది రోజులకు మొదలైన పంచాయితీ ఇప్పటికీ తీరలేదు. ఇప్పట్లో తేరుకునే పరిస్థితీ కనిపించడం లేదు? ఒక్కటిగా మెలగాల్సినవారు ఎందుకిలా గొడవ పడుతున్నారు. ఈ ట్రైయాంగిల్ ఫైట్ ఏంటో ఇప్పుడు చూద్దాం విశాఖ నగరంలోని కీలక నియోజకవర్గం పెందుర్తి. ఈ స్థానం నుంచి జనసేన ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కూటమి పెట్టుకున్న నిబంధనల ప్రకారం పెందుర్తిలో

2లో




## అద్దె కొంపల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

- అద్దె ఇంట్లో నిర్వహిస్తున్న అనంతగిరి అంగన్‌వాడీ కేంద్రం-1
- సౌకర్యాలు లేక చిన్నారులు,
- బాలింతలు, గర్భిణులు ఇబ్బందులు
- 74 నూతన భవనాలకు 16 భవనాలు పూర్తి
- నిర్మాణంలో ఉన్నవి 30 భవనాలు
- పనులు ప్రారంభం కానివి 24 భవనాలు
- పనులు పూర్తయిన అప్పగించనవి నాలుగు భవనాలు
- నాడు-నేడులో వివిధ దశలో ఉన్నవి నాలుగు భవనాలు

అనంతగిరి, సెప్టెంబరు 28 రిపబ్లిక్ న్యూస్

2లో

## తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ దూకుడు..




తిరుపతి 28 సెప్టెంబర్, రిపబ్లిక్ న్యూస్ తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ విచారణ కొనసాగుతోంది. తిరుపతిలో సిట్ బృందం వివరాలు సేకరించే పనిలో ఉంది. టీటీడీ ఈవో నుంచి వివరాలు సేకరిస్తోంది సిట్. పద్మావతి అతిథి గృహంలో సమావేశమైన సిట్ బృందం అన్ని వివరాలను పరిశీలిస్తోంది. కల్తీ నెయ్యి వ్యవహారంపై చంద్రబాబు ప్రభుత్వం నియమించిన సిట్ బృందం ఈ మధ్యాహ్నం తిరుపతి చేరుకుంది. వారు రావడంతోనే నేరుగా తిరుమల కొండపైకి వెళ్లారు. శ్రీవారిని దర్శించుకున్న తర్వాత తిరిగి సాయంత్రం 5 గంటల ప్రాంతంలో సిట్ బృందం సభ్యులు తిరుపతిలోని పద్మావతి అతిథి గృహానికి చేరుకున్నారు. మొదటిసారి ఆ బృందం సభ్యులంతా ఈ అతిథి గృహంలోనే భేటీ అయ్యారు. ఈ కేసు విషయంలో ఎలా ముందుకెళ్లాలి? ఎలాంటి ఆధారాలు సేకరించవచ్చు?

2లో

# కోట్లాది మంది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా రాజకీయ దుర్బుద్ధితో సీఎం చంద్రబాబు నాయుడి చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం...

**నంద్యాల సెప్టెంబర్ 28 ( రిపబ్లిక్ న్యూస్):** ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం పై సీఎం చంద్రబాబు నాయుడు రాజకీయ దుర్బుద్ధితో లేవనెత్తినకొన్ని దుష్ప్రచారం ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉందని, ఇటువంటి అసత్యపు ప్రచారాలు ఇకనైనా సీఎం చంద్రబాబు నాయుడు మానుకోవాలని, ఆ అఖిలాండ బ్రహ్మాండ కోటి నాయకుడు శ్రీ వెంకటేశ్వర స్వామి మంచి బుద్ధిని ప్రసాదించాలని, ఇటువంటి రాజకీయ కుయుక్తులకు ఇకనైనా స్వస్తి పలకాలని నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు కోరారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు నంద్యాల పట్టణం గుడిపాటి గడ్డలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తిరుపతి లడ్డు ప్రసాదం పై సీఎం చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళనం చేయాలని ఆ దేవదేవుని వేడుకున్నారు.

ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ.. కోట్లాది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతి లడ్డు ప్రసాదం పై నిరాధారమైనటువంటి ఆరోపణలు చేసి వైఎస్ఆర్ పార్టీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పై దుష్ప్రచారాలు చేస్తున్నారని, ఇది తగదన్నారు కోట్లాదిమంది మనోభావాలకు సంబంధించిన అంశాలను ప్రస్తావించేటప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు పలుమార్లు వివేచనతో ఆలోచించి వెల్లడి చేయాలని హితవు పలికారు. ఒకవేళ తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ ఉన్నట్లు అనుమానాలు ఉంటే అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం హైకోర్టు సిట్టింగ్ జడ్జిలతో ఎటువంటి విచారణ అయినా చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు చేసిన దుష్ప్రచారాన్ని ప్రజలు హర్షించరని అన్నారు.

గత కొద్ది రోజులుగా కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు చేస్తున్నటువంటి అబద్ధపు ప్రచారాలతో వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను అపవిత్రం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయాలని వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలను చేశామన్నారు. చంద్రబాబు నాయుడుకు సద్బుద్ధి ప్రసాదించాలని, రాష్ట్రం బాగుండాలని, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రాముఖ్యత, తిరుపతి లడ్డు విశిష్టత మరింత ముందుకు తీసుకువెళ్ళి భక్తుల్లో నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంపొందించేందుకు వెంకటేశ్వర స్వామి వారికి



ప్రత్యేక పూజలు నిర్వహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ ప్రతాప్ రెడ్డి రామసుబ్బయ్య, శరత్, కౌన్సిలర్స్ కృష్ణమోహన్,పున్న రాజేశ్వరి, మాజీ కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ ,పున్న శేషయ్య, కిరణ్ కుమార్, చింత శ్రీనివాసులు, రామ సుబ్బారెడ్డి, శివ నాగిరెడ్డి, దండే సుధాకర్, దండే శ్రీనివాసులు, రవికుమార్ రెడ్డి, శంకర్ నాయక్, కుమ్మరి రాముడు, సన్నాల సాయిరాం రెడ్డి, టివి రమణ, చింతకుంట్ల భాస్కర్ రెడ్డి, మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలి.


## మంత్రి బీసీకి వినతి పత్రం తో పాత్రికేయులు



**బనగానపల్లి, 28 సెప్టెంబర్, రిపబ్లిక్ న్యూస్ ::** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక వసతుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు వినతిపత్రం ఇచ్చారు. శనివారం పట్టణంలోని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్, బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షులు గుండం సర్వేశ్వరరెడ్డి ల ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని.. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో 60 శాతం రాయితీ కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, సూర్య నరసింహారెడ్డి, కార్యదర్శి షాషావలి, గౌరవ అధ్యక్షులు రఘురామిరెడ్డి , మండల అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బాల చెన్నయ్య, ఉపాధ్యక్షులు సిటీ కేబుల్ రఘురామిరెడ్డి, మధు, జర్నలిస్ట్ సంఘం నాయకులు ఏబీఎన్ రమణ, టీవీ 5 సుబ్బయ్య, 10 టీవీ శ్రీకాంత్, 6టీవీ ఓబులేసు, రమణ సాగర్, దిశ కుమారస్వామి, సుధాకర్, దస్తగిరి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మాకు పదవుల కంటే - ప్రజలు ప్రజాసేవే ముఖ్యం

## నాగిని రవి సింగారెడ్డి...



**నంద్యాల సెప్టెంబర్ 28 ( రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని శిల్పా సేవా సమితి నందు 200 మంది మహిళలకు దాదాపు 30 లక్షల రూపాయలు రుణాలను నేడు బ్యాంక్ చైర్ పర్సన్ నాగిని రవి సింగారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు గెలిచినా ఓడిన శిల్పా సేవాసమితి కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది...

ఈ సందర్భంగా మహిళా బ్యాంక్ చైర్ పర్సన్ నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ ముందుగా నంద్యాల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ నంద్యాల పట్టణంలోని 200 మంది మహిళలకు దాదాపు 30 లక్షల రూపాయలు అందజేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు అదేవిధంగా నంద్యాల నియోజకవర్గంలో గత 14 సంవత్సరాల నుండి శిల్పా మహిళా బ్యాంకును నిర్వహించడం జరుగుతుందని గెలిచినా ఓడిన రాజకీయాలకు కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల ఆశీస్సులు పొందుతున్నామని అలాగే నంద్యాల నియోజకవర్గంలో ఏ రాజకీయ నాయకుడు చేయని విధంగా శిల్పా కుటుంబం సంపాదించిన దానిలో కొంతవరకు నంద్యాల ప్రజల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు చాలామంది ఎలక్షన్లు ఉన్నప్పుడు మాత్రమే సేవా కార్యక్రమాలు నిర్వహించి అయిపోయిన వెంటనే వాటిని ఆపివేయడం



జరుగుతుందన్నారు నంద్యాల ప్రజలకు శిల్పా సేవాసమితి ద్వారా సేవా కార్యక్రమాలు అందిస్తూనే ఉంటామని తెలియజేశారు...

ఈ కార్యక్రమంలో మహిళా సంఘం డైరెక్టర్ పూర్ణిమ మేనేజర్ హరిలీల, సేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ ,సహదేవుడు మహిళలు పాల్గొన్నారు

# శ్రీ కాళికామాత ఆలయంలో 3వ తేదీ నుంచి దేవి నవరాత్రి ఉత్సవాలు



ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప కాలనీలో వెలసిన శ్రీ కాళికా మాత ఆలయంలో అక్టోబర్ 3 నుండి 13 వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు దురుగడ్డ రవీంద్రచారి తెలిపారు. శనివారం ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో ఏడాది కూడా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతినిత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు అలంకరణలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దుర్గాష్టమి రోజున అమ్మవారి మహిషాసుర మర్దిని అలంకారం, మహర్నవమి మూలా నక్షత్రం రోజున కూడా ప్రత్యేక పూజలు, ఉత్సవము నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ రవీంద్రాచారి వివరించారు. ఆలయ ఉత్సవ కమిటీ కార్యదర్శి విశ్వకర్మ రామాచారి మాట్లాడుతూ కమిటీ సహకారాలతో ఈ ఏడాది కూడా అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఉత్సవాలను జయప్రదం చేయాలని రామాచారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిటీ అధ్యక్షురాలు దురుగడ్డ అనురాధ, ఉపాధ్యక్షురాలు దురుగడ్డ సావిత్రమ్మ, బి గోవిందమ్మ, మరియు ఆలయ కమిటీ సభ్యులు మహిళా సభ్యులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలి

**- డిప్యూటీ డిఈవో మహమ్మద్ బేగ్**

**మోడల్ స్కూల్ లో ఘనంగా వన మహోత్సవం**

**బండి ఆత్మకూరు,సెప్టెంబర్ 28,( రిపబ్లిక్ న్యూస్):-** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని డిప్యూటీ డిఈవో మహమ్మద్ బేగ్, నంద్యాల మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ కుమార్,ఎంపీడీవో వాసుదేవ గుప్తా,ఎంఈవోలు

యశోద,మోహన్ రెడ్డిలు అన్నారు.శనివారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో విద్యాశాఖ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టింది. పాఠశాలలోని సుమారు 200 మంది విద్యార్థులకు మొక్కలను దత్తతకిచ్చి మొక్కలు పెంచే బాధ్యతను అప్పగించింది.ఇందులో భాగంగా శనివారం స్థానిక మోడల్ స్కూల్లో చైర్మన్ ఆకుమల్ల రమేష్ ఆధ్వర్యంలో అధికారులు విద్యార్థుల చేత మొక్కలు నాటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 కార్యక్రమంలో భాగంగా మానవ మనుగడకు మొక్కలు ఎంతో అవసరమని గుర్తించి ఈ వన మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగానే మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని



ఎన్జీసిసి చంద్రశేఖర్ రెడ్డి, ప్రిన్సిపల్ అబ్దుల్ రఫీ, జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ కెవి సుబ్బారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కెవి సుందర్రావు, ఎస్ఎస్సి ప్లానింగ్ అధికారి మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్చి నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

## - ఎంపీడీవో వాసుదేవ గుప్తా

**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 28,( రిపబ్లిక్ న్యూస్):-** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ( పిఎం జివై) కింద మంజూరై వివిధ దశల్లో ఆగిపోయిన గృహ నిర్మాణాలను మార్చి ఆఖరి నాటికి పూర్తి చేయాలని ఎంపీడీవో వాసుదేవ గుప్త, హౌసింగ్ ఏఈ వాసుదేవుడు, మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రహిమాన్ లు సూచించారు.శనివారం సచివాలయం రెండులో గ్రామ సర్పంచ్ సిరిమను సంధ్య అధ్యక్షతన అధికారులు గృహ నిర్మాణ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరైన గృహ నిర్మాణ లబ్ధిదారులు గడువులోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తేనే బిల్లులు మంజూరు అవుతాయని హౌసింగ్ ఏఈ తెలిపారు.దీన్ని దృష్టిలో ఉంచుకొని గృహ నిర్మాణ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని సూచించారు. మార్చి ఆఖరిలోపు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు.ఈ సమావేశంలో పంచాయతీ సెక్రటరీ నటరాజ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జిక్కిరియా, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు చెన్నయ్య,హరిప్రసాద్ టిడిపి నాయకులు బైరెడ్డి మధుసూదన్ రెడ్డి,జాకీర్ ఖాన్, గృహ నిర్మాణ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# పండ్ల తోటల సాగులో ప్రతి రైతు రాణించాలి?

**మాజీ కర్నూలు జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు**

**- తన పొలం లో వందకు పైగా పండ్ల మొక్కలు సాగు చేసిన సంజీవరాయుడు**

**- పలువురికి ఆదర్శంగా నిలిచిన సంజీవరాయుడు**

**అహోబిలం, సెప్టెంబర్ 28, రిపబ్లిక్ న్యూస్:** ఆళ్లగడ్డ మండల పరిధిలోని అహోబిలం గ్రామంలో మాజీ కర్నూలు జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు పండ్ల తోటల సాగులో రాణిస్తున్నారు. పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పొలంలో జామా, మామిడి, కొబ్బరి వంటి పలు రకాల 100 మొక్కలను నాటినట్లు తెలిపారు.బి

పండ్ల తోటల సాగుతో రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉంటుం దన్నారు. మంచి లాభాల సాగు అని చెప్పారు. ప్రతి ఒక్క రైతు పండ్ల సాగులో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులకు తన వంతుగా సలహాలు, సూచనలు



తెలియజేసేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని చెప్పారు.

# అక్టోబర్ ఆరవ తేదీ నుంచి జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు.

**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 28, రిపబ్లిక్ న్యూస్.** పట్టణంలోని శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అక్టోబర్ నెల ఆరవ తేదీ నుండి జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్లు పి. మౌలాలి రెడ్డి, పి. షేక్షావలి రెడ్డి వెల్లడించారు. 42వ జూనియర్స్ జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీల బ్రోచర్ ను శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్లు పి. మౌలాలి రెడ్డి, పి. షేక్షావలి రెడ్డి, కర్నూలు జిల్లా సాఫ్ట్ బాల్ సెక్రటరీ విజయ కుమార్ పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి. మౌలాలి రెడ్డి, పి షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ శ్రీ రామకృష్ణ పీజీ కళాశాల, శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం సంయుక్తంగా 42వ జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నంద్యాల పట్టణంలో జాతీయస్థాయి పోటీలను నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఐదు రోజులపాటు నంద్యాలలో జరిగే జాతీయస్థాయి పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అన్ని రకాల వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే పోటీలు శ్రీ రామకృష్ణ పీజీ కళాశాల క్రీడా మైదానంలో పోటీలు జరుగుతాయన్నారు. కర్నూలు జిల్లా సాఫ్ట్ బాల్ సెక్రటరీ విజయ కుమార్ మాట్లాడుతూ అక్టోబర్ ఆరవ తేదీ నుండి ప్రారంభమయ్యే పోటీలు పదో తేదీన ముగుస్తాయని తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని రకాల వస్తువులను కల్పించేయమని అన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా అన్ని రకాల చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పీడీలు శ్రీధర్, శ్రీనివాస రెడ్డి, దాస్, నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# రాజకీయ దుర్బుద్ధితో శ్రీవారి లడ్డూ పై ఇంత దుష్పచారం ఎందుకు బాబు.

**దేవాలయాలు, చర్చిలు, మసీదుల జోలికి వెళ్లిన వారు చరిత్రహీనులవుతారు.**

**వెలుగోడు సెప్టెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్** రాజకీయ దుర్బుద్ధితో తిరుమల శ్రీవారి లడ్డూ పవిత్రతను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం ఎందుకు చంద్రబాబు అని వెలుగోడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రశ్నించారు. కూటమి నాయకులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చంద్రబాబు నాయుడు

రాజకీయ దుర్బుద్ధితో తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం పై చేసిన దుష్ప్రచారాన్ని, పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో. వైయస్ ఆర్సీపీ శ్రేణులు పూజలు చేయుచున్న విషయం తెలిసింది. శ్రీశైల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శిల్ప చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు వెలుగోడు మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వెలుగోడు మండల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వెలుగోడు పట్టణం గండిపేట శ్రీలక్ష్మి ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్ల గుడికి వెళ్లి పూజా కార్యక్రమాలు . నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సీపీ నాయకులు దేశం తిరుపం రెడ్డి, ఇలియాస్ ఖాన్, బళ్లాని సత్యనారాయణ, సర్పంచ్ వేల్పుల జైపాల్ ,టి భాష షంషీర్ శంకర్ . రాజేష్ గోవిందు ,తెలుగు రమణ, వెంకటేశ్వర్లు, గోవర్ధన్ రెడ్డి, వలి, ఆరిఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆళ్లగడ్డలో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు..



దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ 117 వ జయంతి కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలోని కెపిజీ పాఠశాలలో శనివారం నిర్వహించారు. అపుస్మా నంద్యాల డివిజన్ అధ్యక్షుడు అమీర్ భాషా ముఖ్యఅతిథిగా పాల్గొని భగత్ సింగ్, కవి గుర్రం జాషువాల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భగత్ సింగ్ ఆశయాలు సాధించడానికి యువత ముందుకు రావాలని ఈ సందర్భంగా అమీర్ భాషా పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి విద్యార్థి సన్నద్ధం కావాలన్నారు. బ్రిటిష్ పాలన నుండి భారత విముక్తి కోసం తన ప్రాణాలనే ఫణంగా పెట్టిన ముద్దుబిడ్డ భగత్ సింగ్ అని అపుస్మ సంఘం అధ్యక్షుడు అమీర్ భాష కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో భగత్ సింగ్ జయంతి వేడుకలు




**గడివేముల. సెప్టెంబర్ ( 29) రిపబ్లిక్ న్యూస్.** మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో భగత్ సింగ్ 117 వ జయంతి వేడుకలు శనివారం నాడు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల ఏవో ఎం.బీ.ఎన్. రాఘవేంద్రరావు మాట్లాడుతూ స్వాతంత్రసమరయోధుడైన భగత్ సింగ్ గురించి కొన్ని విషయాలను పిల్లలకు తెలిపారు. 'భగత్ సింగ్' యువతకు ఆదర్శం భగత్ సింగ్ ఆశయాలను మనం పాటించాలి. భగత్ సింగ్ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో సింహ స్వప్నం 12 ఏళ్లకే ఆ వీరుడు భరతజాతి విముక్తి కోసం కంకణం కట్టాడు. 14 ఏళ్లకే భారత స్వాతంత్ర సంగ్రామంలో అడుగుపెట్టాడు. 23 సంవత్సరములకే బలిదానం చేసి యువతరంలో జ్వాలను రగిల్చాడు.

ఇతను ధైర్యానికి ప్రతీక, దేశభక్తికి ప్రతిరూపం భగత్ సింగ్ ధీరత్వానికి మారుపేరు నవతరానికి ఒక స్ఫూర్తి భయం ఎరగని భారతీయుడు భగత్ సింగ్ అంతులేని ధైర్యానికి కొలమానం. ఉరితాడులో ఉయ్యాలలూగిన భారత తేజం. ఆ విప్లవ వీరుడు పేరు లేకుండా పోరాట చరిత్రే లేదు. చిన్ననాటి నుండే నర నరాల్లో దేశభక్తిని ఇనుమడింప చేసుకున్నాడు భగత్ సింగ్. అందుకే దశాబ్దాలు గడిచిన ఆ విప్లవ వీరుడి త్యాగం ఇంకా సజీవంగానే ఉంది. దేశ విదేశాల్లో ఎన్నో పోరాటాలకు ఆజ్యం పోసింది. చివరకు భరతమాత సంఖ్యలను తెంచేందుకు ఉరితాడునే పూలమాలగా మెడలో వేసుకున్న ధైర్యశాలి. త్యాగం ఆదర్శానికి భగత్ సింగ్ నిదర్శనం అని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ ప్లేస్‌మెంట్ డ్రైవ్.

**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 28, రిపబ్లిక్ న్యూస్ ::** ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో ఇటీవల నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ప్రముఖ సంస్థ ట్యాప్ అకాడమీ పాల్గొంది. ఈ డ్రైవ్‌లో కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి, విజయవంతంగా ఎంపికయ్యారు.

ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ద్వారా 15 మంది విద్యార్థులు ట్యాప్ అకాడమీ సంస్థ లో ఉద్యోగ అవకాశాలను పొందారు.

క్యాంపస్ సెలక్షన్ ప్రక్రియలో విద్యార్థుల టెక్నికల్, కమ్యూనికేషన్ నైపుణ్యాలను మూల్యాంకనం చేసి, వారిని తగిన ఉద్యోగాలకు ఎంపిక చేశారు. విద్యార్థుల ఈ విజయం కళాశాల పేరు ప్రఖ్యాతలను మరింత పెంచిందని కళాశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్లేస్మెంట్ సంపాదించిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల చైర్మన్ శనివారపు వెంకట్రామిరెడ్డి తరఫున శనివారం నాడు కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ శనివారపు దినేష్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాకేష్ ట్యాప్ అకాడమీ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి వేంకటేశ్వరస్వామితో పెట్టుకున్నోడు ఎవడూ బాగుపడలేదు.

### తిరుమల వెంకన్న కొండపై జగన్ పాపాలే ఆయన మెడకు చుట్టుకున్నాయి,
### నాలుగు గోడల మధ్య బైబిల్ చదివే జగన్ తిరుమలను ఎలా గౌరవిస్తారు
### సీఎం చంద్రబాబు చొరవతోనే టీటీడీలో జగన్ అక్రమాలు బయటపడ్డాయి
### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 28, రిపబ్లిక్ న్యూస్ :** ప్రపంచంలోని హిందువుల ఆరాధ్య దైవం తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి తో పట్టుకున్నోడు ఎవడూ బాగుపడలేదని, గత ఇదేళ్ళ వైసీపీ అధినేత జగన్ పాలనలో టీటీడీలో చేసిన ఘోర పాపాలే ఆయన మెడకు చుట్టుకున్నాయని, హిందువులే కాదు ముస్లింలు, ఇతర మతాల వారు కూడా తిరుపతి లడ్డును పవిత్రంగా భావించి తింటారని, నాలుగు గోడల మధ్య బైబిల్ చదివే జగన్ తిరుమలను ఎలా గౌరవిస్తారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశ్నించారు.

శనివారం నందికొట్కూరు నియోజకవర్గం పాత ముచ్చుమర్రి గ్రామంలో నూతన అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీ బైరెడ్డి శబరి ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను జగన్ పాలనలో చిన్నాభిన్నం అయ్యాయని, ఏకంగా తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను దెబ్బతీసి హిందువుల మనోభావాలను గాయపరిచారని, ప్రపంచ హిందూ ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతిని జగన్ పాలనలో వ్యాపార కేంద్రంగా చేసి నిధులు, ఆభరణాలు దోపిడీ చేయబడ్డాయని, ఆలయ పవిత్రతను నాశనం చేసేందుకు పవిత్రమైన తిరుమల లడ్డులో కూడా కల్తీ చేసి పెద్ద తప్పు చేశారని బైరెడ్డి శబరి ఆరోపించారు. జగన్ పాలనలో అన్యమతస్థులు, నాస్తికులను టీటీడీ చైర్మన్లుగా చేసి ఆలయ ప్రతిష్ఠ మసకబారేలా చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. క్రిస్టియన్ సాంప్రదాయం ప్రకారం భూమన కరుణాకర్ రెడ్డి కూతురు వివాహం చేసి మళ్ళీ ఇటీవల తిరుమలలో ఎలా ప్రమాణం చేస్తారని ఆమె ప్రశ్నించారు. హిందువులతో పాటు అన్ని మతాలవారు, ముస్లింలు కూడా తిరుమల లడ్డును పవిత్రంగా భావించి తింటారని, హిందువుల దైవంగా భావించే గోమాత కొవ్వు, ముస్లింలు తీవ్రంగా వ్యతిరేకించే పంది కొవ్వు టీటీడీ లడ్డులో కల్తీ చేయడం మహా పాపం అన్నారు. హిందువులుగా ఇతర మతాల ప్రార్థన స్థలాలకు వెళ్ళితే వారి అనుమతి, ఆచార వ్యవహారాల ప్రకారం దర్శనం చేసుకుంటామని, టీటీడీ ఆచార వ్యవహారాలు గౌరవించకుండా జగన్ తిరుమల వెళ్తామంటే హిందువుల మనోభావాలు దెబ్బ తీయడం కాదా అని ఎంపీ బైరెడ్డి శబరి నిలదీశారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడగానే గత జగన్ ఇదేళ్ళ పాలనలో టీటీడీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై దృష్టి సారించగా ఏకంగా పవిత్రమైన టీటీడీ లడ్డులోనే పంది, చేప, గోవుల కొవ్వులను నెయ్యి స్థానంలో కల్తీ చేశారని కేంద్ర ప్రభుత్వ అధీనంలోని ల్యాబ్ లలో బయటపడడం ఆందోళన కలిగించిందన్నారు. టీటీడీలో జగన్ గ్యాంగ్ ఆరాచకాలు సీఎం చంద్రబాబు సాక్ష్యంతో బయటపెడితే సమాధానం చెప్పకుండా మళ్ళీ నిందలు వేయడం, ఇతర కులాలను జగన్ రెచ్చగొట్టడం సరికాదన్నారు.

నేరం చేసిన వారు శిక్షించబడాలని, టీటీడీతో పాటు రాష్ట్రంలోని హిందూ ఆలయాలను పరిరక్షించి, ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా, ఆలయాల పవిత్రతను కాపాడాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విజ్ఞప్తి చేశారు.

# ఎస్సీ, ఎస్టీ అత్యాచారానికి గురైన బాధితులకు సత్వర న్యాయం అందించండి.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.




**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 28, రిపబ్లిక్ న్యూస్ :** షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ జాతులు, అణగారిన వర్గాల ప్రజలపై దాడులు, అత్యాచారానికి గురైన బాధితులకు సత్వర న్యాయం, పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని సెంటనరీ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ ఏ పద్మజ, సాంఘిక సంక్షేమ అధికారి, కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అత్యాచారానికి గురైన బాధితులకు సత్వర న్యాయం అందించడంతోపాటు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని సూచించారు. కమిటీ సభ్యులు సూచించిన మేరకు అన్ని గ్రామాలలో స్మశాన వాటిక సమస్యల ఉందని గతంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి స్మశాన వాటికల సమస్యలు కొంతవరకు పరిష్కరించామని మరోమారు భూములను గుర్తించి ఏర్పాటు చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. నంద్యాల పట్టణంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కమిటీ సభ్యులతో చర్చించి త్వరితగతిన నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అన్ని మండలాలలో ప్రతినెలా చివరి తేదీ పౌర హక్కుల దినోత్సవం గా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఉన్న 146 సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ)నిధులతో ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని కలెక్టర్ వివరించారు. డిస్ప్యూట్ లేదా లిటిగేషన్ ఉన్న వ్యవసాయ భూములను మాత్రమే రెడ్ మార్క్ ఉంచుతామని, కమిటీ సభ్యులు సూచించిన భూములను క్షేత్రస్థాయిలో విచారించి నివేదికలు తెప్పించుకొని నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. నియోజకవర్గాలలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు అయితే స్థలాల కేటాయింపుకు చర్యలు తీసుకుంటామన్నారు. నందికొట్కూరు, ఆత్మకూరు, ఉయ్యాలవాడ, ప్యాపిలీ మండలాలలో కుల ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో పెండింగ్ లో ఉన్న కేసులకు సంబంధించిన అంశాలను పోలీసు, రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 2023 డిసెంబర్ వరకు ఎఫ్ఐఆర్ నమోదైన 156 కేసులకు సంబంధించిన 278 మంది బాధితులకు 3.90 కోట్ల రూపాయల నష్ట పరిహారాన్ని అందించామన్నారు.

ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ అత్యాచార కేసులను దాదాపుగా క్లియర్ చేశామన్నారు. ఎన్నికల ప్రక్రియ ఉండడం వల్ల కొంతమేర ఆలస్యం జరిగిందని పెండింగ్లో ఉన్న కేసులు అన్నింటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. సఫాయి కర్మచారుల సమస్యలను పరిష్కరిస్తాం. సఫాయి కర్మాచారులకు జీతభత్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. అలాగే కార్మికులకు గ్లౌజులు, మాస్కులు, అందజేయడంతో పాటు ఇతర రక్షణ బాధ్యతలు తీసుకుంటామన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా కార్మికులందరికీ 74 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా సరఫరా చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, డిఎస్పీలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# జిల్లాలో క్విక్ రియాక్షన్ టీంల ఏర్పాటు

### శాంతి భద్రతల పరిరక్షణ, నేర నివారణే లక్ష్యంగా క్యూ. ఆర్.టీల పనితీరు
### వృత్తి నైపుణ్యం, మార్షల్ ఆర్ట్స్ లో ప్రత్యేక శిక్షణ
### -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ నేర నివారణే లక్ష్యంగా జిల్లాలో కొంతమంది సిబ్బందిని ఏర్పాటు చేసుకొని వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడంతోపాటు యోగ, మార్షల్ ఆర్ట్స్, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన చర్యలు, దేహదారుఢ్యం పై శ్రద్ధ తీసుకునేలా శిక్షణ ఇచ్చి ప్రతి సబ్ డివిజన్ కి 11 మంది చొప్పున నియమించడం జరిగిందని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సబ్ డివిజన్ నుండి 11 మందిని క్విక్ రియాక్షన్ టీం లుగా ఏర్పాటుచేసి వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇవ్వడం జరిగిందని ,వీరు సబ్ డివిజన్ హెడ్ క్వార్టర్ లో ఉంటూ స్పెషల్ పార్టీ ఎక్విప్మెంట్ ధరించి ఏదైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు శాంతిభద్రతల పరిరక్షణలో ముందు ఉండే లాగున శిక్షణ ఇవ్వడం జరిగిందని ఈ శిక్షణలో వారికి సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ (మార్షల్ ఆర్ట్స్) , యోగ ,సర్క్యూట్ ట్రైనింగ్, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులు నిర్వహించేలా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. విజిబుల్ పోలీసింగ్ లో ప్రముఖ పాత్ర వహిస్తూ శాంతి భద్రతల పరిరక్షణ నేర నివారణ లక్ష్యంగా క్విక్ రియాక్షన్ టీం లు పని చేయడం జరుగుతుంది. వారి సబ్ డివిజన్ నందు జరిగే విఐపి, వివిఐపి బందోబస్తులో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా విధులు నిర్వహించేలా శిక్షణ ఇవ్వడం జరిగింది. సబ్ డివిజన్ పరిధిలో జరిగే ధర్నాలు, రాస్తారోకోలు, నాటు సారాయి, అక్రమ మద్యం గంజాయి, లాడ్జి చెకింగ్ మొదలగు అన్ని రకాల రైడ్స్ ఈ క్విక్ రియాక్షన్ టీం విధులు నిర్వహించడం జరుగుతుంది. కార్డెన్ సర్చ్ ,నాకాబంది ,వెహికల్ చెకింగ్ మొదలగు వాటిలో ముఖ్యపాత్రను పోషించడం జరుగుతుంది.అంతేకాక స్పెషల్ పార్టీ




విధులలో భాగంగా మాబ్ ఆపరేషన్, రోప్ పార్టీ, ఏరియా డామినేషన్ మరియు కూంబింగ్ విధులు, ఫీల్డ్ క్రాఫ్ట్ లాటి డ్రిల్, ప్రథమ చికిత్స, సీపీఆర్, అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు, ప్రముఖుల బందోబస్తు విధులు మొదలగు వాటిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ విజయ భాస్కర్, ఎలీషా వలి, పిసి ఆర్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ ఆదినారాయణ, ఆర్మ్డు రిజర్వ్ ఇన్స్పెక్టర్ మంజునాథ్, శ్రీనివాసులు, ఆర్ ఎస్ ఐ దాదాపీరా, క్యూ.ఆర్.టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.





## ఆల్ ఇండియా ర్యాంక్స్ లో శాంతిరాం కు 5వ ర్యాంకు




**పాణ్యం ప్రజా పబ్లిక్ న్యూస్:** ఆల్ ఇండియా ర్యాంక్స్ లో నెరవాడమెట్ట సమీపంలో ఉన్న శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలకు 5వ ర్యాంకు వచ్చినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వీ సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం ఏ ఐ సి టి ఈ ఆధ్వర్యంలో ఎడ్యూ స్కిల్స్ లో ఇంటర్న్ షిప్ లలో అత్యంత ప్రతిభ కనబరిచినందుకు కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ భవన్లో ఈ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఏ ఎస్ సి హెచ్ ఈ చైర్మన్ డాక్టర్ కే .రామ్మోహన్ రావు చేతుల మీదుగా సాయంత్రం కళాశాల ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం ర్యాంకు ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు.

కేంద్ర మంత్రిత్వ శాఖ ఏఐసిటిఈ ,శాంతి రామ్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా ఇంటర్నెట్ షిప్ ప్రోగ్రాంలను అత్యధికంగా నిర్వహించినందుకు జాతీయ స్థాయిలో ఈ ఔన్నత్య ధ్రువీకరణ పత్రం అందాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇందుకు కారణమైన కళాశాల కళాశాల స్కిల్ డెవలప్మెంట్ కెరియర్ హెచ్ ఓ డి సుకీర్తి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com



# పథకాలు పక్కదారి కోసమే కల్తీ లడ్డు పుకార్లు

**జగన్ పర్యటను అడ్డుకోవడం సిగ్గు చేటు**

**సీఎం చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రసాదించు స్వామి**

**మంచి ప్రభుత్వం కాదు.. ప్రజలకుముంచే ప్రభుత్వం**

**మండల కన్వీనర్, జడ్పిటిసి, మండల అధ్యక్షురాలు**



గడివేముల: సెప్టెంబర్ ( 28) రిపబ్లిక్ న్యూస్.

కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం కాదు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పథకాలు పక్కదారి కోసమే తిరుమలలోకల్తీ లడ్డు అని పుకార్లు లేపుతున్నారని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలను ముంచే ప్రభుత్వమని జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి,ఎంపీపీ నాగమద్దమ్మ,పార్టీ మండల మండల కన్వీనర్ శివరామిరెడ్డిలు విమర్శించారు.సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు కూటమి నేతలకు మంచి బుద్ధిని ప్రసాధించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండల పర్యిధిలోని బిలకలగూడూరు గ్రామ సమీపంలోని బాలాజీ ఆలయంలో వెంకటేశ్వరస్వామికి మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాదిమంది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా రాజకీయ దుర్బుద్ధితో సీఎం చంద్రబాబు నాయుడు చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండించిన వైఎస్ఆర్సిపి నాయకులు కూటమి నాయకులు అభివద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లేని నిబంధనలు ఇప్పుడు వస్తాయా.. ఒక భక్తుడిగా భక్తి భావంతో తిరుమల దర్శనానికి వెళ్తుంటే ఆటంకాలు కల్పించడం పట్ల ఉద్దేశపూర్వకమని ప్రజలు అందరూ గ్రహిస్తున్నారు. ఇప్పటికే లడ్డు అంశం ప్రపంచవ్యాప్తంగా దుమారం లేపుతుంది. దీంతో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను దేశ ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. వెంకటేశ్వరస్వామి లడ్డుపై వివాదస్పదంగా మాట్లాడిన భక్తులు నమ్మడం లేదన్నారు. తాజాగా మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తిరుమలకు వెళ్తే పార్టీకి కలిసి వస్తుంది. కూటమి ప్రభుత్వానికి మరింత చెడ్డ పేరు వస్తుందన్న ఉద్దేశంతోనే ఆంక్షలు విధించారనేది ప్రజలకు తెలిసి పోయిందన్నారు.ఇది కూటమి నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలని ప్రజలు నమ్ముతున్నారన్నారు. చంద్రబాబు తిరుమల లడ్డుపై చేసిన వ్యాఖ్యలను భక్తులు నమ్మకపోడంతో పాటు ప్రసాదాలను గతం కంటే ఇప్పుడు ఎక్కువగా అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పుడు తాను ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు జగన్ మోహన్‌రెడ్డిపై నింధనలు వేయడం విడ్డూరంగా ఉందన్నారు.మంచి ప్రభుత్వం అని చెప్పుకునే కూటమి నేతలు వందరోజుల్లో చేసిందేమి లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను డైవర్ట్ చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకలు మధుసూధన గుప్తా, రామక్రిష్ణారెడ్డి,నాగేశ్వరరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, శివానందరెడ్డి,ఎల్లారెడ్డి,మేఘనాధరెడ్డి,ప్రతాపరెడ్డి,సీవీ రమణయ్య, నంద్యాల వెంకటేశ్వర్లు, రఘుమాధవరెడ్డి,పుల్లయ్య,రాంభూపాల్‌రెడ్డి,రమేష్,చంద్రమౌశ్వరరెడ్డి,ఉశేన్‌భాష, రమణ, సర్పంచ్‌లు నారాయణ,రామ్మోహన్‌రెడ్డి,నాగేశ్వరరెడ్డి,ఎంపీటీసీలు మహేశ్వరరెడ్డి,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మూసీ ప్రాజెక్టుతో కొత్త తలనొప్పి తెచ్చుకుంటున్న కాంగ్రెస్

హైదరాబాద్ సెప్టెంబర్ 28 ( రిపబ్లిక్ న్యూస్): మూసీ సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన ప్రాజెక్టు ప్రజా వ్యతిరేకతకు గురి కాకముందే తాత్కాలికంగా పక్కన పెట్టాలని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ సూచించారు. ఏబీఎన్‌లో ప్రసారమయ్యే వీకెండ్ కామెంట్ విత్ ఆర్కేలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంతే ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు ఆయుధాలు ఇస్తున్నారని అన్నారు. పాలనాధినేతగా రేవంత్ కాస్త దూకుడు తగ్గించుకోవాలని.. మాటతీరు సౌమ్యంగా ఉండాలన్నారు.

విపక్ష నేత సీఎం చంద్రబాబే టార్గెట్‌గా ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ చేసిన పనులు ఆ పార్టీని కోలుకోలేని దెబ్బ తీశాయని.. వైసీపీ ఓటమిలో మాటతీరు ప్రభావం కూడా ఎంతో ఉందన్నారు. హైదరాబాద్‌లో హడలెత్తిస్తున్న హైడ్రా, మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఇళ్లపై బుల్డోజర్ల వంటి కార్యక్రమాలపై రాధాకృష్ణ కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ నిర్ణయాలు ఎప్పుడైనా ప్రజామోదంగానే ఉండాలన్నారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేతలు అందుకు కారకులైన మాజీ సీఎం కేసీఆర్‌ను ఇరిక్కించొచ్చన్నారు. కానీ.. ప్రజలు అవినీతి ప్రాతిపాదికన ఓట్లేయట్లేదని.. అందుకు ప్రత్యక్ష ఉదాహరణే జగన్ అని పేర్కొన్నారు.

**రుణమాఫీ పేరుతో పౌరుషానికి..**

ప్రభుత్వ ఆర్థిక వనరులు, ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా పౌరుషానికి వెళ్లి కాంగ్రెస్ రూ.2 లక్షల రుణమాఫీ చేసిందని ఆర్కే అన్నారు. తద్వారా విపక్షబీఆర్ఎస్‌కు కాంగ్రెస్సే ఆయుధం సమకూర్చినట్లైందని పేర్కొన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇబ్బడిముబ్బడిగా హామీలిచ్చిందని వాటిని అమలు చేయడం కత్తిమీద సామేనని ఆర్కే అభిప్రాయం వ్యక్తం చేశారు. అటు హైడ్రా, మూసీ, ఇటు రైతు రుణమాఫీ తదితర పనులతో స్వల్ప ప్రజా వ్యతిరేకత మొదలైందని.. అది పెరగకముందే సీఎం రేవంత్ అప్రమత్తం కావాలని సూచించారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఫ్రీ హ్యాండ్ ఇచ్చిందని.. కానీ రేవంత్ విషయంలో అది జరగట్లేదన్నారు. మంత్రులు ఎవరికి వారే ముఖ్యమంత్రులుగా వ్యవహరిస్తున్నారని ఆర్కే పేర్కొన్నారు.


**బీఆర్ఎస్‌కు అందివచ్చిన అవకాశం..**

కాంగ్రెస్ చేస్తున్న తప్పిదాలు బీఆర్ఎస్‌కు అందివచ్చిన అవకాశంలా మారాయని ఆర్కే అన్నారు. "బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. తమది నిర్మాణాత్మక ప్రభుత్వం అయితే కాంగ్రెస్‌ది కూల్చివేతల ప్రభుత్వం అంటున్నారు. ఈ వాదన బలపడకముందే కాంగ్రెస్ అలర్ట్ కావాలి. బీఆర్ఎస్ ఇంత త్వరగా కోలుకుంటుందని ఎవరూ అనుకోలేదు. ఎన్నికల వరకు ఊపుమీదున్న బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా ఎదగలేకపోతోంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో కేటీఆర్, హరీశ్‌లకు దూకుడు తగ్గించుకోవాలని కేసీఆర్ చెప్పారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని కేసీఆర్ భావిస్తున్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వచ్చే ఏడాది వరకు వేటు పడేలా చేయాలని వారితో ఆయన అన్నట్లు తెలిసింది. ఈలోపు ప్రభుత్వంపై వ్యతిరేకత తీసుకొచ్చే బాధ్యతను కేటీఆర్, హరీశ్ రావులకు అప్పగించారు" అని ఆర్కే తన వీకెండ్ కామెంట్‌లో పేర్కొన్నారు.

**తెలంగాణ బాపునే కాదనుకున్నారు..**

"ప్రజలకు నచ్చకపోతే ఎవరినైనా గద్దె దింపుతారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చరిత్రను ఎవరూ చెరిపేయలేరు. తెలంగాణ బాపు కేసీఆర్‌నే ప్రజలు ఓడించారంటే.. అలాంటిది కాంగ్రెస్ సర్కార్ ఎంత అప్రమత్తంగా పని చేయాలి. ఇకనైనా రేవంత్ దూకుడు తగ్గిస్తారో లేదో వేచి చూడాలి" అంటూ ఆర్కే అన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడి మతోన్మాదాన్ని తరిమికొడదాం-డివైఎఫ్ఐ,




, నంద్యాల అర్బన్ సెప్టెంబర్ 28 ( రిపబ్లిక్ న్యూస్): భగత్ సింగ్ 117వ జయంతి కార్యక్రమాన్ని భగత్ సింగ్ గ్రంథాలయం దగ్గర ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి నంద్యాల డివైఎఫ్ఐ పట్టణ కమిటీ పట్టణ కార్యదర్శి శివ, పట్టణ ఉపాధ్యక్షులు సాయి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్.శివ మాట్లాడుతూ 1907 సెప్టెంబర్ 28వ తేదీ లాయల్పూర్ జిల్లా బంగా గ్రామంలో జన్మించిన భగత్ సింగ్ లాల లజపతిరాయి మహాత్మా గాంధీ పిలుపులను అందుకొని భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు తెలిపారు. ఏడు సంవత్సరాల వయసులో గద్దర్ వీరుడైన కత్తర్ సింగ్ ని బ్రిటిష్ పోలీసులు అరెస్టు చేస్తే వాళ్ల చిన్నమ్మకు ధైర్యం చెప్పాడని తెలిపారు. తమ పెరట్లో తుపాకులు నార్తే అవి పెరిగి భారీగా తుపాకులు కాస్తాయి వాటి ద్వారా బ్రిటీష్ సామ్రాజ్యవాదులను తరిమి కొట్టొచ్చు కదా అని తన తండ్రికి తెలిపిన వ్యక్తి అని అన్నారు. లాలజపతిరాయ్ పై బ్రిటిష్ ప్రభుత్వం కాల్పులు జరిపితే ప్రతి చర్యగా సాండర్స్ అనే పోలీసును కాల్చి చంపారని ఆ తర్వాత భగత్ సింగ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక విప్లవ పోరాటాలను గ్రంథాలను అధ్యయనం చేసి టెర్రరిజం నుండి మార్క్సిజం వైపుకు, ఆస్తికము నుండి నాస్తికం వైపుకు మారారని తెలిపారు. భగత్ సింగ్ నౌజవాన్ భారత్ సభ, హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికం ఆర్మీ అసోసియన్ పేరుతో ఆనాటి విద్యార్థును యువకులను స్వతంత్ర పోరాటంలో పాల్గొనేలా చేశారని తెలిపారు. స్వతంత్ర పోరాటానికి తూట్లు పొడిసే విధంగా లాలాలజపతిరాయ్ ఇందు మహాసభకు వెళ్లడంతో మహమ్మద్ అలీ జిన్నా ముస్లిం లీగ్ తో పనిచేయడం వల్ల తీవ్రంగా వ్యతిరేకించిన వ్యక్తి భగత్సింగ్ అని తెలిపారు. నాన్న క్షమాభిక్ష కోరమంటే సున్నితంగా తిరస్కరించి తండ్రిగా జన్మ ఇవ్వడం వరకే నీ హక్కు ఎలా బ్రతకాలి ఎలా చనిపోవాలని నా ఇష్టమని తెలిపిన వ్యక్తి భగత్ సింగ్ అని తెలిపారు. నేడు భగత్ సింగ్ కోరుకున్న సమ సమాజం కాకుండా మతోన్మాద రాజ్యం రావడం ఇలాంటి తరుణంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఉత్తరప్రదేశ్లో మతోన్మాదం తెచ్చరిల్లి మూఢత్వం పెరిగిపోయి రెండు సంవత్సరాల విద్యార్థిని ఉపాధ్యాయులే నరబలి ఇవ్వడం సమాజానికి సిగ్గుచేటని ఈ సందర్భంగా తెలిపారు. ఈ తరుణంలో యువకులు విద్యార్థులు శాస్త్రీయ విద్యా విధానం కోసం, శాస్త్రీయబద్ధంగా బ్రతకడం కోసం మతఉన్మాదానికి, మూఢత్వానికి వ్యతిరేకంగా పోరాడినప్పుడే భగత్ సింగ్ కి నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణం నాయకులు సాయి, అర్జున్ కుమార్, రాశేఖర్, వేణు, మా భాష, తదితరులు పాల్గొన్నారు.

# కూలితే.. అంతే!

**గత ఐదేళ్లూ కనీస మరమ్మతులు చేపట్టని వైసీపీ ప్రభుత్వం**

**ప్రస్తుతం భారీ వాహనాల రాకపోకలతో పొంచి ఉన్న ముప్పు**

**ఇప్పటికే తరచూ ప్రమాదాలు..**

**కుప్పకూలితే తప్పని రవాణా ఇక్కట్లు**

**ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని ప్రజల విన్నపం**



పాలకొండ సెప్టెంబర్ 28 ( రిపబ్లిక్ న్యూస్): జిల్లాలో పార్వతీపురం-పాలకొండ ప్రధాన రహదారిలో ఉన్న వంతెనలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. భారీ వాహనాల రాకపోకలతో అవి ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. దీంతో వాహన దారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగించాల్సి వస్తోంది. వర్షాలు పడే సమయాల్లో వారి బాధలు రెట్టింపవుతున్నాయి. కాగా పొరపాటున ఆయా వంతెనలు కూలితే.. పార్వతీపురం-పాలకొండ ప్రధాన రహదారిలో ప్రత్యామ్నాయ మార్గం కూడా లేదు. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

**ఇదీ పరిస్థితి..**

– జిల్లాలో పాలకొండ-పార్వతీపురం ప్రధాన రహదారిలో నాగావళి నదిపై ఉన్న వంతెనతో పాటు వీరఘట్టం సమీపంలోని ఒట్టిగెడ్డ, పాలకొండ మండల పరిధిలోని రావాడగెడ్డ, జంపరకోట గెడ్డలపై ఉన్న వంతెనలు పూర్తిగా మరమ్మతులకు గురయ్యాయి. భారీ వాహనాల రాకపోకలతో అవి ఊగిసలాడుతున్నాయి. వాస్తవంగా గత వైసీపీ ప్రభుత్వం వాటి నిర్వహణను గాలికొదిలేసింది. ఐదేళ్ల కాలంలో వంతెనల మరమ్మతులకు నిధులు కూడా మంజూరు చేయలేదు.

– బొబ్బిలి సమీపంలోని పారాది వంతెన దెబ్బతినడంతో బొబ్బిలి-పార్వతీపురం మీదుగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమబెంగాల్‌కు వెళ్లే భారీ వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆయా భారీ వాహనాలను జిల్లాలోని పాలకొండ-పార్వతీపురం, పాలకొండ-భామిని మీదుగా ప్రయాణిస్తున్నాయి. అయితే ఆయా రహదారుల్లో ఉన్న వంతెన పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు.

– నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో 20 టన్నుల నుంచి సుమారు 80 టన్నుల బరువుతో భారీ వాహనాలు ప్రయాణాలు సాగిస్తున్నాయి. అయితే ఆయా వాహనాల డ్రైవర్లు వాటి సామర్థ్యాన్ని గుర్తించడం లేదు. దీంతో రోడ్లతో వంతెనలు కూడా మరింత అధ్వానంగా మారుతున్నాయి. భారీ వర్షాలు కురిసే సమయాల్లో అయితే వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండగా.. వంతెనలు కుప్పకూలే అవకాశం ఉందనే వ్యాఖ్యలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

– పాలకొండ-రాజాం ప్రధాన రహదారిలో సంకిలి వద్ద నాగావళి నదిపై సుమారు 30 సంవత్సరాల కింద నిర్మించిన వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరింది.

– వీరఘట్టం మండలంలోని ఒట్టిగెడ్డపై ఉన్న వంతెన, పాలకొండ మండలం పరిధిలో జంపరకోట, రావాడగెడ్డలపై ఉన్న వంతెనల మీదుగా 20టన్నుల వాహనాలు ప్రయాణిస్తే.. ప్రమాదమేనని ఇప్పటికే ఆర్‌అండ్‌బీ అధికారులు నివేదికలు అందించారు.

– జిల్లాలోని పాలకొండ, సీతంపేట, భామిని మండలాల మీదుగా కూడా ఒడిశాకు చెందిన భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఆయా మార్గాల్లో ఉన్న వంతెనల సామర్థ్యం కూడా అంతంతమాత్రమే. ఇప్పటికే భామిని మండలంలో అలికాం-బత్తిలి అంతర్రాష్ట్ర రహదారి పూర్తిగా గుంతలమయంగా మారింది. ఈ దారిలో ఉన్న పలు వంతెనలు కూడా ప్రమాదపుటంచున ఉన్నాయి.

**కానరాని హెచ్చరిక బోర్డులు...**

ప్రధాన రహదారుల్లో ఉన్న వంతెనల వద్ద ఇప్పటికీ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇటీవల పాలకొండ మండలం రావాడ గెడ్డపై ఉన్న వంతెన రక్షణగోడను ఓ లారీ ఢీకొని గెడ్డలోకి దూసుకుపోయింది. మరో భారీ వాహనం ఈ మార్గంలో వెళ్లే క్రమంలో రావాడగెడ్డపై వంతెన కొంతమేర కుంగింది. రక్షణగోడ కూడా కూలిపోయింది. భారీ ప్రమాదాలు సంభవించకముందే ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

**ప్రతిపాదనలు పంపించాం**

పాలకొండ-పార్వతీపురం రహదారిలోని జంపరకోట, రావాడగెడ్డల వంతెనల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కావాల్సి ఉంది. అక్కడి రోడ్డు ఇరుకుగా ఉన్నందున ఆ రెండు వంతెనలను పునర్నిర్మించాల్సి ఉంది.

# దేవదాయ శాఖ అధికారి బాధ్యతల స్వీకరణ



పర్చూరు, సెప్టెంబరు 28 రిపబ్లిక్ న్యూస్) : పర్చూరు గ్రూపు దేవదాయశాఖ అధికారిగా దామా నాగేశ్వరరావు శనివారం బాధ్యతలను చేపట్టారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు మం డ లం, మల్లవరం శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయ ఈవోగా విధు లు నిర్వహిస్తూ సా?ధారణ బదిలీల్లో భాగంగా పర్చూరు వచ్చారు. ఇప్ప టి వరకు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న శిరీష మార్టూరు బదిలీ అ య్యారు. దామా నాగేశ్వరరావుకు పర్చూరు-2తో పాటు, పర్చూరు-1, యద్దనపూ డి మండలం యనమదల దేవస్థానాలకు ఇన్‌చార్జి బాధ్యతలను కూడా అప్పగిస్తూ కమిషనర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాగేశ్వరరావు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# రామతీర్థంలో ప్రాయశ్చిత్త పరిహార హోమం

**ప్రాయశ్చిత్త పరిహార హోమంలో పాల్గొన్న ఎంపీ అప్పలనాయుడు, ఎంఎల్ఎ నాగమాధవి, బంగార్రాజు తదితరులు**

**రామతీర్థంలో ప్రాయశ్చిత్త పరిహార హోమం పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, మార్క్‌ఫెడ్ చైర్మన్**



నెల్లిమర్ల, సెప్టెంబరు 28 రిపబ్లిక్ న్యూస్): తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయంలో లడ్డూ ప్రసాదం తయారీలో జరిగిన అపచారానికి ప్రాయశ్చిత్తంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో శనివారం ప్రాయశ్చిత్త పరిహార శాంతి హోమం నిర్వహించారు. సుమారు మూడున్నర గంటల పాటు జరిగిన హోమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే లోకం నాగమాధవి, ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ తిరుమల ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రమని, లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ జరగడం బయటపడ్డాక కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. తిరుమలలో జరిగిన అపచారానికి ప్రాయశ్చిత్త పరిహార శాంతి హోమం నిర్వహించి దేవుని ఆశీస్సులు కోరుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు సువ్వాడ రవిశేఖర్, చనమల్లు వెంకటరమణ, కడగల ఆనంద్‌కుమార్, మహంతి చిన్నంనాయుడు, కంది చంద్రశేఖర్‌తో పాటు దేవస్థానం ఈవో వై.శ్రీనివాసరావు, రామతీర్థం సేవా సంఘం ప్రతినిధులు రేగాన గోవిందరావు, కాటమనేని బాలాజీ, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోగా కుసమకుమారి బాధ్యతల స్వీకరణ



బల్లికురవ, సెప్టెంబరు 28 రిపబ్లిక్ న్యూస్) : బల్లికురవ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా కుసుమకుమారి శనివారం బాధ్యతలను చేపట్టారు. ప్రకాశం జిల్లా దర్శి ఎంపీడీవోగా పనిచేస్తున్న కుసుమకుమారిని బల్లికురవకు ని యమించారు. ఇప్పటి వరకు ఇక్క డ ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేస్తున్న ఏవో రాంబాబు నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందేంచే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు. కార్యాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు ఎంపీడీవోను కలిసి అభినందనలు తెలిపారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com